**FOURTH PARTNER GETS $70 MN FUNDS**
**JUNE 16, 2018**
**ANDHRA JYOTI**

# ఫోర్త్ పార్ట్‌నర్ ఎనర్జీలో రూ.450 కోట్ల పెట్టుబడులు

## టిపిజి గ్రోత్ వెల్లడి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఫోర్త్ పార్ట్‌నర్ ఎనర్జీలో 7 కోట్ల డాలర్ల (దాదాపు రూ.450 కోట్లు) పెట్టుబడులు పెట్టినట్లు టిపిజి గ్రోత్ నిర్వహణలోని ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ 'ది రైజ్ ఫండ్' వెల్లడించింది. పునరుత్పాదక ఇంధన సేవల కంపెనీ విధానం ద్వారా పారిశ్రామిక, వాణిజ్య, కార్పొరేట్, ప్రభుత్వరంగ సంస్థలకు ఫోర్త్ పార్ట్‌నర్ సేవలందిస్తోంది. పునరుత్పాదక ఇంధన వనరుల రంగంలో ఫోర్త్ పార్ట్‌నర్‌ను మరింత పటిష్ఠం చేసేందుకు ఈ పెట్టుబడులను వినియోగించనున్నట్లు టిపిజి గ్రోత్ వెల్లడించింది. దీర్ఘకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందాల ద్వారా పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ రంగ సంస్థల క్లయింట్లకు ఫోర్త్ పార్ట్‌నర్ సౌర విద్యుత్‌ను సరఫరా చేస్తోంది. అంతేకాకుండా ఈ పెట్టుబడులతో సంస్థ.. తన విద్యుత్ పంపిణీ నిర్వహణ సొల్యూషన్స్‌ను విస్తరించటంతో పాటు పశ్చిమాసియా, ఆగ్నేయాసియా, ఆఫ్రికా దేశాలకు విస్తరించనున్నట్టు టిపిజి తెలిపింది.